AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

ఇలువేలుపు వెంకమ్మ పేరంటాలు ఆశీస్సులతో

# ఔచిత్యమ్

**అంతర్జాల తెలుగు పరిశోధన మాసపత్రిక**

(ISSN: 2583-4797) సగర్వనిర్వహణలో... www.auchithyam.com

# "తెలుగు పరిశోధనవ్యాసరచన పోటీలు – 2023"

ఆంధ్రభాషాసాహిత్యాలపై పరిశోధనాత్మకత దినదినాభివృద్ధి చెందుతున్న శుభతరుణమిది. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో తెలుగు వాఙ్మయ, సాహిత్య, సారస్వతాలపై ఎన్నెన్నో వైవిధ్యమైన పరిశోధనలు వెలుగు చూస్తున్నాయి. సదస్సులు, సమావేశాలు, కార్యశాలలు, పరిశోధన పత్రికలు, ప్రత్యేకసంచికల్లో చోటుచేసుకుంటున్న చర్చలు, విశ్లేషణలు, సిద్ధాంతాల నిరంతరాయ కృషితో "తెలుగులో పరిశోధన" ఇప్పటికే ఉత్తమ ఫలితాలనందిస్తూ సమాజోద్ధరణకు దోహదపడుతోంది.

ఈ స్ఫూర్తితో **"ఔచిత్యమ్" - అంతర్జాల తెలుగు పరిశోధన మాసపత్రిక** (ISSN: 2583-4797) - ప్రామాణిక పరిశోధనవ్యాసాల సృజనే లక్ష్యంగా "తెలుగు పరిశోధనవ్యాసరచన పోటీలు-2023" నిర్వహించాలని సంకల్పించింది. ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు ఈ క్రింద నిర్దేశించిన **అయిదు విభాగాలలో** ఏదైన ఒక అంశాన్ని స్వీకరించి, తమ వ్యాసాలను పోటీలకు పంపవచ్చు.

**1) భాషాశాస్త్రం 2) సాహిత్యం / కళలు 3) ఛందోవ్యాకరణాలంకారాలు 4) జానపదవిజ్ఞానం 5) పత్రికలు**

## వ్యాసరచన పోటీల నియమనిబంధనలు - సమాచారం:

1. మీ వ్యాసం పైన పేర్కొన్న **అయిదు విభాగాలలో ఏదైన ఒకదానికి సంబంధించినదై** ఉండాలి. ఒక్కొక్కరూ ఒకటి కంటే ఎక్కువ వ్యాసాలు కూడా పంపవచ్చు.
2. **పూర్తిచేసిన హామీ పత్రాన్ని తప్పనిసరిగా** జతచేయాలి. లేకపోతే మీ వ్యాసం స్వీకరించలేము.
3. **'యూనికోడ్ ఫాంటు'తో, 'ఎమ్మెస్ వర్డ్'లో** తయారు చేసిన మీ పరిశోధన వ్యాసాన్ని, పూర్తి చేసిన హామీ పత్రంతో "editor@auchithyam.com" అనే విద్యుల్లేఖకు పంపగలరు. ఇతర ఫార్మేట్లలో పంపే వ్యాసాలను పోటీకి స్వీకరించలేము.
4. **వ్యాసాలు పంపడానికి చివరితేదీ : 26.01.2023**
5. **ఫలితాల విడుదల - విజేతల ప్రకటన : 14.02.2023**

**విజేతలకు వారి కృషికి తగ్గ నగదు బహుమానం, ప్రశంసాపత్రం అందజేయబడతాయి.**

**ఎంపికైన వ్యాసాలు ఔచిత్యమ్-అంతర్జాల మాసపత్రిక రాబోయే సంచికలలో ప్రచురితమౌతాయి.**

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

## వ్యాసరచనలో అనుసరించదగ్గ పరిశోధన పద్ధతులు - సూచనలు:

- "నమూనా వ్యాసం" **లోని** సూచనలు పాటిస్తూ వ్యాసాన్ని పంపాలి. పుటల పరిమితి లేదు.
- **వ్యాసశీర్షిక**: క్లుప్తంగా, తగినవిధంగా ఉండాలి.
- **వ్యాసకర్త వివరాలు:** వ్యాసకర్తపేరు, విద్యార్హతలు, వృత్తివివరాలు, చిరునామా, చరవాణిసంఖ్య, విద్యుల్లేఖలను వరుసగా శీర్షిక క్రింద, కుడివైపున పొందుపరచాలి
- **'ఉపోద్ఘాతం'**: వ్యాసం ప్రధానోద్దేశాన్ని సంక్షిప్తంగా తెలియజేయాలి
- **ఉపశీర్షికలు:** ప్రధానవిషయాన్ని విభజించుకుని, వాటికి తగినట్టుగా పొందుపరచాలి
- **ప్రధానవిషయం: విశ్లేషణాత్మక / విమర్శనాత్మక పద్ధతులలో** అనుశీలించాలి.
- **సూచికలు / ఉల్లేఖాలు:** వ్యాసం మధ్యలో శ్లోకాలు, పద్యాలు, కవితలు, గేయాలు, ఇతరుల ఉటంకింపులు, ఉదాహృతాలకు సంబంధించిన వివరాలను వరుసగా - పుస్తకం పేరు, భాగం, సంఖ్య మొ. సంక్షిప్తాక్షరాలలో కుండలీకరణాలలో పేర్కొనవచ్చు. (హార్వర్డ్ ఉల్లేఖన విధానం) (ఉదా: భార. ఆది. 2.33). పూర్వ/వర్తమానపరిశోధకుల దృక్పథాలను అవసరమైన చోట చేర్చి చర్చించవచ్చు.
- **ఉపసంహారం / ముగింపు:** పరిశోధన ఫలితాల సారాంశాన్ని, ఆవిష్కరించిన నవీన సిద్ధాంతాలను, అభిప్రాయాలను, సాహిత్య, సామాజిక ప్రయోజనాలను వెల్లడించాలి
- **ఉపయుక్తగ్రంథసూచి**: వ్యాసరచనకు తోడ్పడిన ఆధారగ్రంథాల / విషయాల జాబితాను అకారాది అనుక్రమణికలో పొందుపరచాలి (కవి / రచయిత పేరు, ఇంటిపేరు. (ప్రచురణ సంవత్సరం). పుస్తకం పేరు, ప్రచురణ సంస్థ, ప్రాంతం)
- **అనుబంధాలు:** పరిశోధనకుపకరించిన చిత్రాలు, వ్రాతప్రతుల నకళ్ళను జతచేయవచ్చు
- **మరింత అవగాహనకు:** జయప్రకాష్, ఎస్. (2003). *పరిశోధన విధానం*, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్ - గ్రంథాన్ని సంప్రదించగలరు.

➢ **ప్రకటనతో జత చేసినవి:** 1) నమూనా పరిశోధనవ్యాసం, 2) హామీ పత్రం

➢ **గమనిక:** ఫలితాల ప్రకటనలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఇందులో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు, అభ్యంతరాలకూ అవకాశముండదు. ఏ సమయంలోనైనా ఈ పోటీలను రద్దు చేసే అధికారం నిర్వాహకులకు ఉంటుంది. **మరిన్ని వివరాలకు:** www.auchithyam.com

**శుభాకాంక్షలతో...**

సంపాదకుడు

"ఔచిత్యమ్" - అంతర్జాల తెలుగు పరిశోధన మాసపత్రిక

06.12.2022

AUCHITHYAM

# హామీ పత్రం

నేను రాసిన "--------------------------------------------------------------------------------------------------------------------------------------------------------------------------------" అనే పరిశోధన వ్యాసాన్ని **"ఔచిత్యమ్ - అంతర్జాల తెలుగు పరిశోధన మాసపత్రిక (ISSN: 2583-4797)"** నిర్వహిస్తున్న **"తెలుగు పరిశోధన వ్యాసరచన పోటీలు - 2023"** నిమిత్తం పంపుతున్నాను.

ఈ పరిశోధన వ్యాసం పూర్తిగా నా సొంతం. ఈ రచన మొత్తం కానీ, ఇందులో కొన్ని భాగాలు కానీ ఏ ఇతర రచనకూ అనుసరణ, అనువాదం కాదని, ఈ వ్యాసరచనలో ఎలాంటి గ్రంథచౌర్యానికీ పాల్పడలేదని హామీ ఇస్తున్నాను. నా పరిశోధనవ్యాసం మరే ఇతర రచయితల/ ప్రచురణకర్తల ప్రచురణ హక్కులనూ ఉల్లంఘించడం లేదు. ఈ విషయంలో ఎలాంటి సమస్య తలెత్తినా నేనే స్వయంగా పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నాను.

ఈ రచన ఏ రూపంలోనూ మరే ఇతర పత్రిక/ పుస్తకాలు/ ప్రసార, సామాజిక మాధ్యమాల్లో ప్రచురితం కాలేదు. ప్రస్తుతం పరిశీలనలోనూ లేదు.

ఈ వ్యాసరచన పోటీలలో ఎంపిక, ఫలితాలు, ప్రచురణ విషయమై న్యాయనిర్ణేతల నిర్ణయాలకు, పోటీ నియమనిబంధనలకు కట్టుబడి ఉంటాననీ, ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపననీ, ఏ రకంగానూ అభ్యంతరాలు వ్యక్తం చెయ్యననీ హామీ ఇస్తున్నాను.

ఈ పరిశోధనవ్యాసం ప్రచురణకు ఎంపికైతే, "ఔచిత్యమ్ – అంతర్జాల తెలుగు పరిశోధన మాసపత్రిక" (https://auchithyam.com)లో రాబోయే ఏవైనా సంచికల్లో, పూర్తిగా కానీ, కొన్ని భాగాలను కానీ ప్రచురించేందుకు వీలుగా మార్పులు-చేర్పులు చేయడానికి సంపాదకవర్గానికి అనుమతి ఇస్తున్నాను. ఈ పత్రికలో ప్రచురించేలోగా ఏ రూపంలోనూ ముద్రించనని, మరొక పత్రిక / ఇతర సామాజిక మాధ్యమాల్లో పొందుపరచనని హామీ ఇస్తున్నాను.

పై విషయాలన్నింటినీ స్వయంగా చదివి, అర్థం చేసుకుని, వాటన్నింటికీ సమ్మతిస్తున్నాను.

**సంతకం, తేదీ** :

**వ్యాసకర్త పూర్తి పేరు** :

**పూర్తి చిరునామా** :

# వ్యాస శీర్షిక

**పరిశోధకుని పేరు**

వృత్తి వివరాలు

పూర్తి చిరునామా.

సెల్: +91 xxxxxxxxxx. email: name@gmail.com

**Keywords:** **ఉదా:** భాష, సాహిత్యం, ప్రక్రియలు, శతకం, నీతులు, విశ్లేషణ, అనువాదం, కవిపేరు, పాత్రచిత్రణ.

**ఉపోద్ఘాతం:** ఒకటి లేదా రెండు పేరాలలో పరిశోధన వ్యాస ముఖ్య ఉద్దేశాన్ని ఉపోద్ఘాతంగా పేర్కొనాలి. కవి/రచయిత పరిచయం, పరిశోధనాంశానికి సంబంధించిన పరిచయవాక్యాలను వ్రాయవచ్చును. పూర్వపరిశోధనలకు సంబంధించిన అంశాలను సంక్షిప్తంగా చర్చించవచ్చును.

**విషయం:**

- పరిశోధన విషయాన్ని కొన్ని విభాగాలుగా తగిన ఉపశీర్షికలతో (సైడ్ హెడ్డింగ్స్) విభజించుకోవాలి.
- ఆయా విభాగాలకు అనుగుణమైన విషయాలను ఉపశీర్షికల క్రింద ఒకటి రెండు పేరాలలో ప్రస్తావించాలి.
- ఎంచుకున్న పరిశోధన సామగ్రి (పుస్తకాల) నుండి పద్యం, కవిత, గేయం, కీర్తన కథ, నవల, నాటకభాగాలు మొదలైన ఉల్లేఖాలను (references) అనుకరణ చిహ్నాల (“ ”) తో తప్పక ఉటంకించాలి.
- ఈ ఉటంకింపుల ప్రక్కనే బ్రాకెట్లో తప్పకుండా వాటికి తగిన సూచికలను సంక్షిప్తాక్షరాలలో పొందుపరచాలి. (ఉదా. ఆం. మ. భార. ఆది. ఆశ్వా. 3, ప. 112)
- పేర్కొన్న ప్రతి పద్యం, కవిత, గేయ, వచన భాగాలను చక్కగా, పరిశోధన ధ్యేయం దృష్ట్యా విశ్లేషించాలి.

**ముగింపు:** పరిశోధనలో వెలువడిన ఫలితాలను విశ్లేషణాత్మకంగా ‘ముగింపు’ అన్న శీర్షిక క్రింద పేర్కొనాలి. కవి ఆత్మీయత, శైలి, ఆకర్షణీయాంశాలు, క్రొత్త విషయాలు, రచన సామాజిక ప్రయోజనం, భాషాసాహిత్యాలకు పరిపుష్టిని చేకూర్చే కావ్య, వ్యాకరణ, అలంకారాది అంశాలు, ప్రత్యేకతలు మొదలైన అంశాలను రెండు మూడు పేరాలుగా ముగింపులో పేర్కొనవచ్చు.

**ఉపయుక్తగ్రంథసూచి:** ముగింపు తరువాత **ఆధారగ్రంథాలన్నింటికీ** ఉపయుక్తగ్రంథసూచిని (ఆధారగ్రంథాలు) తప్పనిసరిగా పొందుపరచాలి. **(రచయితపేరు, ఇంటిపేరు. (ప్రచురణ సంవత్సరం). గ్రంథం పేరు, ప్రచురణసంస్థ, ప్రచురణ స్థలం.)** సంకలనగ్రంథాలకు సంపాదకుడి పేరు పేర్కొనాలి. పత్రికావ్యాసాలు, బ్లాగ్, వెబ్సైట్లకు పూర్తివివరాలు తెలపాలి.

**ఉదా:**
1. కృష్ణదేశికాచార్యులు, తిరుమల. (2013). *కావ్యనందనం*, రెండవసంపుటం, పాలపిట్ట బుక్స్, హైదరాబాదు.
2. నారాయణరెడ్డి, సి. (2001). *ఆధునికాంధ్ర కవిత్వము, సంప్రదాయములు; ప్రయోగములు,* విశ్వంభర విజయ్ పబ్లికేషన్స్, హైదరాబాద్.